RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 1-7 - 2024 పేజీలు : 6

Digital Edition

## 'కల్కి'.. రూ.500 కోట్ల క్లబ్లో చేరిక



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కించిన మైథాలాజిక్, సైన్స్ ఫిక్షన్ 'కల్కి 2898 ఏడీ' చిత్రం ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా రూ.500 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది.ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్దర్శకత్వంలో తెరకెక్కినక ల్కి 2898 ,పాన్ బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. పురాణాలను, సైన్సును ముడిపెడితూ తీసిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేసింది. విడుదలైన తొలిరోజే 191.5 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించిన ఈ మూవీ వారంతానికి రూ.500 కోట్ల క్లబ్లో చేరిపోయింది. దీంతో కల్కి చిత్రం వసూళ్లపై ప్రభాస్ అభిమానులు సామాజిక మాధ్యమాల్లో హోరెత్తిస్తున్నారు.

## అంతర్జాతీయ టీ20 కెరీర్ కు వీడ్కోలు పలికిన జడేజా



మన, సాక్షి గొంతుక డెస్క్:

భారత స్టార్ ఆల్రౌండర్ రవీంద్ర జడేజా..అంతర్జాతీయ టీ20 కెరీర్కు వీడ్కోలు పలికాడు. ఇప్పటికే పొట్టి ఫార్మాట్కు రోహిత్, కోహ్లి గుడ్బై చెప్పగా తాజాగా జడేజా కూడా ఈజాబితాలోలచేరిపోయాడు.బ్రిడ్జాన్: భారతస్టార్ఆల్రౌండర్ రవీంద్ర జడేజా..అంతర్జాతీయ టీ20 కెరీర్కు వీడ్కోలు పలికాడు. ఇప్పటికే పొట్టి ఫార్మాట్కు రోహిత్, కోహ్లి గుడ్బై చెప్పగా తాజాగా జడేజా కూడా ఈ జాబితాలో చేరిపోయాడు. ఆది ఇన్స్టాగ్రామ్ వేదికగా జడేజా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు.

## విషసంస్కృతి సరైనది కాదు



మాజీమంత్రి, వైఎస్సార్సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ

మన సాక్షి గొంతుక డెస్క్:

పార్టీ ఆఫీసులు, ప్రభుత్వ భవనాలపైదాడులు,యూనివర్సిటీల్లో వీసీలను బెదిరించడం వంటి విషసంస్కృతి తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని మాజీమంత్రి, వైఎస్సార్సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. దౌర్జన్యాలు, కిరాతక చర్యలకు ప్రజాస్వామ్యంలో తావులేదన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలాంటి దుశ్చర్యలు కొనసాగకూడదని హితవు పలికారు. అధికారంలో ఉన్న వారు సంయమనం పాటించాలని సూచించారు.

## డీఎస్ కు ఘన నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక డెస్క్::

మరణంతో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతగల నేతను కోల్పోయిందనిముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి డీఎస్ చేసిన సేవలకు గుర్తింపుగా సరైన గౌరవం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని చెప్పారు. కొద్ది రోజుల్లోనే డీఎస్ కుటుంబసభ్యులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం నిజామాబాద్కు విచ్చేసిన రేవంత్ రెడ్డి ధర్మపురి శ్రీనివాస్ భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళి అర్పించిన రేవంత్ రెడ్డి డీఎస్ కుటుంబ సభ్యు లను ఓదార్చారు. పార్టీకి డీఎస్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చి పోలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డిఎస్ కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నివాళి అర్పించిన అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2004లో కాంగ్రెస్ పార్టీని అధికా రంలోకి తీసుకురావడానికి పీసీసీ అధ్యక్షుడిగా డిఎస్ రాజకీయశక్తులను ఏకీకరణ చేయడంలో ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. డీఎస్ ఆలోచన విధానం, సమన్వయం దృష్టిలో పెట్టుకుని 2009లోను ఉమ్మడి రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావాలంటే డి.శ్రీనివాస్కు పీసీసీ పదవి ఇవ్వాలని ఆనాడు సోనియా గాంధీ అవకాశం ఇచ్చారు. డీఎస్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ రెండవసారి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. డీఎస్ పనితనం, చొరవను కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. కాంగ్రెస్ పార్టీకి, సోనియాగాంధీ కుటుంబానికి విధేయు డుగా డీఎస్ ఉన్నారని, అందువల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్య కతను సోనియాగాంధీకి చెప్పడంలో డీఎస్ కీలకంగా వ్యవహ రించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో డీ. శ్రీనివాస్ కృషి మరువలేనిదని చెప్పారు. డీఎస్ తీసుకున్న చొరవతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై సోనియా గాంధీ కరీంనగర్ సభలో కీలకమైన ప్రకటన చేసినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఒక సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో జీవితాన్ని ప్రారంభించిన డీఎస్ అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని రేవంత్ రెడ్డి చెప్పారు. డీఎస్ మరణ వార్త తెలిసిన తర్వాత అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు తమ సంతాపాన్ని తెలపాలని తనకు సూచించినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ డ్డి. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ నాయకులు మధు యా ష్కి గౌడ్, హనుమంతరావు, ఎమ్మెల్సీ జీవన్రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మీ తల్లి పేరుతో మొక్కను నాటండి



మన సాక్షి గొంతుక డెస్క్::


ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 111వ ఎపిసోడ్ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆదివారం పలు అంశాలపై మాట్లాడారు. లోక్సభ ఎన్నికల అనంతరం తొలి మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ప్లాంట్ ఫర్ మదర్' పేరుతో కొత్త ప్రచారం చేపడుతున్నాం. అమ్మ పేరుతో నేను ఒక మొక్క నాటాను. మీరు మీ తల్లితో లేదా, మీ అమ్మ పేరుతో మొక్కను నాటండి' అని అన్నారు.

## పెన్షన్ పండుగకు వేళాయె

### రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి

మన సాక్షి గొంతుక /అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభం కానుంది. అందుకు సంబం ధించి అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసింది. ఒకే రోజు లబ్ధిదారులం దరికీ కొత్త పెన్షన్ అందించే ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిం ది. ఆ మేరకు అధికార యంత్రాంగంఅవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ప్రత్యేకించి కొత్త ప్రభుత్వం సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా తొలిసారి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా సీఎం పెన్షన్ పంపిణీ , చేయనున్నారు.




## కేదార్నాథ్లో మంచు తుపాను

మన సాక్షి గొంతుక డెస్క్::

కేదార్నాథ్లో మంచు తుపాను

ఉత్తరాఖండ్లోని కేదార్నాథ్ గాంధీ సరోవర్ ప్రాంతంలో ఆదివారం(జూన్30) ఉదయం మంచు తుపాను చెలరేగింది. 'కేదార్నాథ్ దామ్ వెనుకాల ఉన్న మంచుపర్వతం దగ్గర ఉదయం 5 గంటలకు మంచు తుపాను వచ్చింది. దీని వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగలేదు. పర్వతం మీద నుంచి మంచు కిందికి వచ్చింది. ఇది కేదార్నాథ్లో అలజడికి కారణమైంది'అని రుద్రప్రయాగ్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విశాఖ అశోక్ తెలిపారు



## నేటి నుంచి టీ-శాట్లో డిజిటల్ పాఠాలు

మన సాక్షి గొంతుక /హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటో తరగతి నుంచిపదోతరగతివరకుపూర్తిస్థాయి డిజిటల్ పాఠాలు సోమవారం (జులై 1) నుంచి ప్రసారం చేయనున్నట్లు టీ-శాట్ నెట్వర్క్ ఒక ప్రకటనలో తెలిపింది.ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు పూర్తిస్థాయి డిజిటల్ పాఠాలు సోమవారం (జులై 1) నుంచి ప్రసారం చేయనున్నట్లు టీ-శాట్ నెట్వర్క్ ఒక ప్రకటనలో తెలిపింది.2024-25 విద్యాసంవత్సరానికిసంబంధించిపాఠ్యాంశాలషెడ్యూలును ప్రకటించింది ఈ ఏడాదికి 223 పాఠశాల పనిరోజులకు సంబంధించి 749గంటలకంటెంటో1498పాఠ్యాంశాలు విద్యాఛానెల్లోప్రసారంఅవుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలవరకుపాఠ్యాంశాలబోధనప్రసారాలు జరుగుతాయనివివరించింది.టీ-శాట్ వెల్లడించింది

## బూర్గుల సాత్ గ్లాస్ పరిశ్రమ మృతి సంఘటనలో

## సందేహాలు నివృత్తి చేయాలి

నమోదైన కేసును 304- నుండి 304 గా మార్చాలి,



ఐదు మంది చనిపోయి ఇతర బాధితులు గాయాలపాలైతే రెండు సంవత్సరాల జైలు శిక్షపడే కేసులు నమోదు చేయడం కరెక్ట్ కాదు,కంపెనీ యజమానిని ఎందుకు అరెస్ట్ చేసి జైలుకు పంపలేదు ప్రజలకు జవాబు చెప్పాలియజమాన్యం బాధితులకు నష్టపరిహారం ఇవ్వకపోతే బీఎస్పీ పార్టీ తరపున శాంతియుత ధర్నా చేస్తాంఅధికారుల తీరు చూస్తుంటే అధికార పార్టీ అండదండలు కంపెనీకి ఉందనిపిస్తుందిసాత్ గ్లాస్ పరిశ్రమ మృతి చెందిన బాధితుల తరఫున షాద్నగర్ బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ప్రశ్న మన సాక్షి గొంతుక /షాద్ నగర్ షాద్ నగర్ లోని బూర్గుల గ్రామ పరిధిలో ఉన్న సౌత్ గ్లాస్ పరిశ్రమలో జరిగిన మృతికి సంబంధించి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై సందేహాలను నివృత్తి చేయాలని పోలీస్ మరియు రెవెన్యూ అధికారులపై ఉందని బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ మీడియాకు తెలిపారు, బాధితులు దాదాపుగా 5 మందికి పైగా చనిపోయి ఆస్పత్రులలో గాయాలపాలైన కేసులో రెండు సంవత్సరాలు శిక్ష పడి కేసులో నమోదు చేయడము కరెక్ట్ కాదనిపిస్తుందన్నారు కేసును 304-%ూఅజూఎ% కి బదులు 304-%×× భూజ% మార్చాలన్నారు, కంపెనీ యజమాని నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని ఇప్పటివరకు కంపెనీ యజమానిని అరెస్టు చేయలేదంటే అధికార పార్టీల అండదండలు కంపెనీ యజమానికి ఉన్నందునే అరెస్ట్ కు వెనకడుగు వేస్తున్నారన్నారు, అన్యం పుణ్యం తెలియని పేద కుటుంబాలు పొట్ట చేత పట్టుకొని బ్రతకడానికి వచ్చి మరణిస్తే, మరణానికి కారకులైన నిందితులను శిక్షించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించడంలో అధికారులు చొరవ చూపాలని తెలిపారు, నిర్లక్ష్యం ధోరణి వీడి బాధితులకు న్యాయం చేయాలని అదేవిధంగా 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు, అలా జరగని పక్షంలో బిఎస్పీ పార్టీ తరఫున శాంతియుత ధర్నా చేపడతామని హెచ్చరించారు,

## ప్రజాసేవలో మల్లంపేట్ కౌన్సిలర్..

మన సాక్షి గొంతుక/ మల్లంపేట్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..



కుత్బుల్లాపూర్ నియోజక మల్లంపేట్ గ్రామంలో గ్రీన్ పార్క్ వెంచర్లు నీళ్ల సమస్యతో బాధపడుతున్న బాధితులకు స్థానిక టిఆర్ఎస్ కౌన్సిలర్ అండగా ఉండి %ఎవీఔా% వాటర్ బోర్డ్ తో మాట్లాడి కాలనీవాసులు పడుతున్న కష్టాల్ని వివరించి ప్రతి ఇంటికి వాటర్ కనెక్షన్ ఇప్పించి వాళ్ల బాధలు తీర్చిన మల్లంపేట్ 22 వార్డ్ కౌన్సిలర్ షామీర్పేట్ సంధ్యా హనుమంతరావు ప్రజాసేవలో ప్రతినిత్యం ముందు ప్రజా సమస్యలపై పోరాడుతూ అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్నహనుమంతరావుకి కాలనీవాసులు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.



## జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు స్థానిక మినీ స్టేడియం దర్మకంచ జనగామలో జూలై 04 వ తేదీన జరుగునని జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికలలో 8,10 మరియు 12 సంవత్సరముల బాల బాలికలకు ఎంపికలు జరుగునని,ఇందులో ఎంపికైన క్రీడాకారులు జూలై 7న గోపీచంద్ అకాడమీ,గచ్చిబౌలిలో జరిగే రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో పాల్గొంటారన్నారు.పాల్గొనే క్రీడాకారులు జూలై 04 ఉదయం 9 గంటలకు జనన ధృవీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు.వయస్సు పరిమితి -08 బాల బాలికలు 08-07-2016 నుండి 07-07-2018 మధ్యలో జన్మించి ఉండాలి.%ఖ%-10 బాల బాలికలు08-07-2014 నుండి 07-07-2016 మధ్యలో జన్మించి ఉండాలి.%ఖ%-12 బాల బాలికలు08-07-2012 నుండి 07-07-2014 మధ్యలో జన్మించి ఉండాలి.ఎంపికలు:08 సంవత్సరాల బాల బాలికలకు50,300 మరియు స్టాండింగ్ బ్రాడ్ జంప్,10 సంవత్సరాల బాల బాలికలకు100,300 మరియు లాంగ్ జంప్,12 సంవత్సరాల బాల బాలికలకు100, 400, 600 మరియు లాంగ్ జంప్.మరిన్ని వివరాలకు గంగిశెట్టి మనోజ్ కుమార్ 9885046437, ఆవుల అశోక్ 9912453220,వంచ చంద్రశేఖర్ రెడ్డి 7799552233 నంబర్స్ లలో సంప్రదించాలన్నారు.



ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి కొమురవెల్లి మల్లన్న చిత్రపటాన్ని అందించిన మాజీ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రి నరేష్

## పాలమూరు గొంతుకనై గర్జిస్తా..!

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం
గెలుపు కోసం ముందడుగు వేసిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు
అభివృద్ధి విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తా బీఆర్ఎస్ కష్టకాలంలో ఎదురొడ్డి నిలిచిన వీరుడు నవీన్ రెడ్డి - మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి





మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో పాలమూరు గొంతుకనై గర్జిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా నూతనంగా గెలుపొందిన నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆదివారం నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవ్వగా నారాయణపేట జడ్పీ వైస్ చైర్మన్ సురేఖ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తన గెలుపు కోసం పనిచేసిన గులాబీ కార్యకర్తకు పాదాభివందనాలు అంటూ సమావేశంలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. తనపై పెట్టిన గురుతరమైన బాధ్యతను సక్రమంగా నెరవేర్చుతూ పాలమూరు జిల్లాలో ప్రజా గొంతుకనై సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకై కృషి చేస్తానని అన్నారు. నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కష్ట కాలంలో ఒక వీరుడిగా ఎదురొడ్డి నిలబడి గెలుపొందినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన ప్రతి పనిని చేసేలా ప్రభుత్వాన్ని నిలదీసి అన్ని పనులు పూర్తిచేసేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సమస్యలపై పోరాడాలని సూచించారు. నవీన్ రెడ్డి గెలుపు జిల్లా టిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త గెలుపని అభినందించారు. జిల్లాలో ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేలకు అందరికీ ఒక గౌరవమని వారు అన్నారు. పాలమూరు జిల్లా ప్రజల గొంతుకవై బిఆర్ఎస్ పార్టీని బతికించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సురేఖ కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ సురేఖ తదితరులు భారీ ఎత్తున సన్మానం చేశారు. నారాయణపేట నియోజకవర్గం ఎంపీటీసీలు కౌన్సిలర్లు జెడ్పిటిసిలు మాజీ సర్పంచులు తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని భారీ సన్మాన సత్కారాలతో ముంచెత్తారు.



శంషాబాద్ సిఐ గా పనిచేసిన షాద్ నగర్ పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన పి విజయ్ కుమార్..

## ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్ కు సూర్యాపేట లో సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (జూన్ 30):



సూర్యాపేటలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన136వ శతాధిక కవి సమ్మేళనంలో జనగామ ప్రముఖ కవి లగిశెట్టి ప్రభాకర్ కు ఘన సన్మానం చేశారు.ప్రముఖ కవి,తెరాస అధ్యక్షులు,కేంద్ర సాహిత్య అకాడమీ సలహ మండలి సభ్యులు డా.నాళేశ్వరం శంకరం,శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ కమిటీ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సమక్షంలో ఈ సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ కవులు మాన్యపు భుజేందర్,రంగరాజు ప్రసాద్,జోగు సుదర్శన్,ముసురం రాజేంద్ర ప్రసాద్,అంకాల సోమయ్య పాల్గొని కవితా గానం చేశారు.

## చెన్నూరులో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



మన సాక్షి గొంతుక, జూన్ 30.(చెన్నూర్)

చెన్నూర్ మండలం చెన్నూరు మున్సిపాలిటీ లోని పురపాలక వీధుల్లో మార్నింగ్ వాక్ చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ కాలని,భేతాళ వార్డుల్లో సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.పారుపల్లి ,లింగన్నపేట,ఎదులబంధం,రొయ్యలపల్లె,అక్గాం గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లోని సమస్యలు తెలుసుకున్నారు.రోడ్లు,డ్రైనేజీ,పోడు భూముల సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే తో చెప్పుకున్నారు.ఎదులబంధం గ్రామం లో 5 లక్షల తో సీసీ రోడ్డు వేస్తామని అలాగే హామీ ఇచ్చారు.రొయ్యలపల్లె డ్రైనేజ్ డ్రైనేజ్ నిర్మించి గ్రామస్తుల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు.జనగామ గ్రామ మాజీ సర్పంచ్ తల్లి గట్టు కిస్టు బాయ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి

25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి
అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థుల కి 33% రిజర్వేషన్ ను కేటాయించాలి
జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి.
బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ బిజెపి రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర శాఖ కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ అధ్యక్షతన భవిష్యత్ కార్యక్రమాలపైన సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో తీవ్రతరమైన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అలాగే గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హతను పెంచాలి. అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలి. అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డిస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డిస్సీ ని ప్రకటించాలి అని తదితర నిరుద్యోగ అంశాల మీద భవిష్యత్ కార్యక్రమాలు నిర్ణహించడం జరిగింది.సమావేశంలో నిర్ణహించిన భవిష్యత్ కార్యక్రమాలు బి2024 జులై 7మండల స్థాయిలో ఎంఆర్ఓ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం మరియు ఎంఆర్ఓ లకు వినతి పత్రం ఇవ్వాలి..2024జులై 5వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయాలు నిరసన ముట్టడి చెయ్యాలి.జులై 8తేదినరోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడి చెయ్యాలి,బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్న అంశాలు. రాష్ట్ర కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో చేయబోయే కార్యక్రమాలను వివరించారు.

## ఉద్యమ స్ఫూర్తిని బావి తరాలకు అందించేలా జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం



జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ ఉద్యమ స్ఫూర్తిని బావి తరాలకు అందించేలా జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం నిర్మాణం చేపట్టాలని జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య అన్నారు.జనగామ జిల్లా ఉద్యమంలో జనగామ చరిత్రకు మూలమైన జైన స్థూపాన్ని జనం దీక్షల ప్రాంతంలో ప్రతిష్టించడం జరిగింది.జనగామ జిల్లా ఏర్పాటు అయ్యాక జిల్లా ఉద్యమం,జిల్లా స్థూపం నిలక్ష్యానికి గురైంది.జిల్లా ఏర్పడి 8 సం.లు పూర్తి అవుతున్న సందర్భంగా జనగామ చరిత్ర,జనగామ ఉద్యమం భావితరాలకు అందించేందుకు జనగామ జిల్లా జెఎసి ఆద్వర్యంలో కేంద్రంలో "జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్థూపం" పునః ప్రతిష్ట చేయాలని జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య చేతుల మీదుగా "జనగామ జిల్లా ఉద్యమ స్ఫూర్తి స్థూపం" పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు,గన్ను కార్తీక్,తుంగ కౌశిక్,ఆసర్ల సుభాష్, సురేష్,వినోద్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవుడు ప్రబోధించిన గీతాజ్ఞానమే త్రైత సిద్ధాంతం



త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం
మన సాక్షి గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి జిల్లా/ఆలేరు:

ఆలేరు మండలం లోని టంగుటూరు గ్రామంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది.భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయం నందు 16 వ శ్లోకము లో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి,అక్షర పురుషుడు అని ఆత్మ గురించి,17 వ శ్లోకం లో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు.అంటే జీవాత్మ ఆత్మ పరమాత్మ అనే మూడు ఆత్మలు ఆధ్యాత్మికం లో ముఖ్యమైనవి అని అర్థం.దీని ఆధారంగానే త్రైత సిద్ధాంత భగవద్గీతను గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు వ్రాశారు.ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదన చేసి శాస్త్ర బద్దత తో కూడిన జ్ఞానం ను అందించారు.మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది., అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-భువనగిరి,జనగాం,చేర్యాల, తొర్రూర్ కమిటీ సభ్యులు దేవేంద్ర,పంచాక్షారీ ,శంకర్, లక్ష్మీనారాయణ,సాయిరాజ్, అశోక్,ఉపేందర్,లింగస్వామి,శివ రామ కృష్ణ,మధుకర్, కోటి, అక్షయ్,శ్రీరామ్ తారక్,లత, లావణ్య,జయమ్మ,సుకన్య, తదితరులు భగవద్గీత ప్రచారం లో పాల్గొన్నారు.

# ఎంపీని కలిసిన బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందిన అనంతరం మొదటిసారిగా జనగామ నియోజకవర్గంలోని ప్రముఖ దేవస్థానం, కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవాలయంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేకొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ ఎంపీ ని , శాలువలతో తో సన్మానించారు. ఈ సందర్భంగా , శివరాజ్ యాదవ్, మాసాపేట రవీందర్ రెడ్డి, నల్ల నాగుల వెంకట్ చారి, ఎద్దు హరీష్ ,జ్యోతిభాస్కర్, సందెల రాములు, నారాయణరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

